# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

బుధవారం 8 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 8, 2023

MAHABUBABAD

పేజీలు : 12
PAGES




గూడూరులో బూత్ కమిటీలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

## కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదు పథకాలకు ఉంటుందా?

- ప్రగతి కొనసాగాలంటే బీఆర్‌ఎస్ రావాల్సిందే..
- సైనికుల్లా పనిచేద్దాం.. ప్రగతికి బాటలు వేసుకుందాం..
- మండలంలో ఐదు వేల మెజార్టీఇస్తే దత్తత తీసుకుంటా..
- బూత్ నాయకులతో మంత్రి సత్యవతిరాథోడ్

12

'కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదు.. ఆ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలకు ఉంటుందా'నని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ ప్రశ్నించారు. గూడూరు మండల కేంద్రంలో మంగళ వారం జడ్పీచైర్‌పర్సన్ బిందు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి ఆమె 51 బూత్ కమిటీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇప్పుడు జరిగిన ప్రగతి కొనసాగాలంటే బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాల్సిందేనని, అందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఐదువేలకు పైగా మెజార్టీ ఇస్తే గూడూరు మండలాన్ని దత్తత తీసుకొని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మి, కేసీఆర్ బీమా వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. *- గూడూరు, నవంబర్ 7*

హస్తం పార్టీలో అసంతృప్తి సెగలు తారాస్థాయికి చేరాయి. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో టికెట్ ఆశించి భంగపడిన నేతలు ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. రెండు నియోజకవర్గాల్లో రెబల్స్ బెడద ఖరారైన అభ్యర్థులకు వణుకు పుట్టిస్తున్నది. 'కలిసొస్తారో.. చేయిస్తారో'నని ఆందోళన చెందుతున్నారు. మహబూబాబాద్ అసెంబ్లీ స్థానానికి డాక్టర్ మురళీనాయక్, కేంద్ర సహాయక మాజీ మంత్రి బలరాంనాయక్, తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ పోటీ పడ్డారు. చివరకు మురళీనాయక్‌కు టికెట్ దక్కడంతో మిగిలిన ఇద్దరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. చివరకు వీరు డోర్నకల్, ఇల్లెందు టికెట్లు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానానికి మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఆ స్థానాలను రాంచంద్రనాయక్, కోరం కనకయ్యకు కేటాయించడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించి భంగపడిన మాలోత్ నెహ్రూనాయక్, భూపాల్‌నాయక్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. నెహ్రూనాయక్ మరో అడుగు ముందుకేసి నేడు ముఖ్య అనుచరులతో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నారు. రెండు నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తుండగా, కాంగ్రెస్‌లో మాత్రం ఇంకా బుజ్జగింపుల పర్వం కొనసాగుతున్నది.

*- మహబూబాబాద్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ)*



# హస్తంలో ముసలం

మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో అసంతృప్తి సెగలు

- టికెట్ ఆశించి భంగపడిన కాంగ్రెస్ నేతల్లో నైరాశ్యం
- రెండు నియోజకవర్గాల్లో రెబల్స్ బెడద
- భవిష్యత్ కార్యాచరణ కోసం నేడు నెహ్రూనాయక్ అనుచరులతో సమావేశం
- అధిష్టానానికి తలనొప్పిగా మారిన వ్యవహారం.. బుజ్జగిస్తున్న నేతలు
- కలిసొస్తారా.. 'చేయి'స్తారానని ఖరారైన అభ్యర్థుల్లో ఆందోళన
- ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్‌ఎస్..

2లో



చిన్నగూడూరు: ఉగ్గంపల్లిలో బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే రెడ్యానాయక్

## కరోనా వైరస్‌లాంటి కాంగ్రెస్ మనకొద్దు

- బలిదానాలతో సాధించిన రాష్ట్రాన్ని దోపిడీదారుల పాలు చేయొద్దు
- ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీ నాయకులు కంటికి కనిపించరు..
- నిత్యం ప్రజల మధ్యే ఉంటున్న నన్ను ఆశీర్వదించాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

12

## బీఆర్‌ఎస్‌తోనే ఇల్లెందుకు గుర్తింపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

- రూ.315.10 కోట్లతో పట్టణ అభివృద్ధి.. 'మిషన్ భగీరథ'తో తీరిన తాగునీటి సమస్య
- కరోనా కష్టకాలంలో అండగా ఉన్నా..
- ఆడబిడ్డగా ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్‌ఎస్ ఇల్లెందు అభ్యర్థి ఎమ్మెల్యే హరిప్రియానాయక్

9

## ఎమ్మెల్యేగా సీతక్క ఏం చేసింది?



కొత్తగూడలో..పెగడపల్లిలో ఓటర్లను అభ్యర్థిస్తున్న బడె నాగజ్యోతి

- ప్రజా సమస్యలు పట్టించుకోనివారిని తరిమికొట్టాలె
- కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే
- పోడుదారులకు రైతుబంధు ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్‌దే..
- ములుగు బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి
- గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇస్తాం
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

3